COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం :

విజయవాడ
తేది : 29.09.2015

# ట్రాన్స్‌పోర్ట్ ఆపరేటర్ల సమ్మెకు సిపిఐ(యం) మద్దతు

అక్టోబరు 1వ తేదీ నుండి రవాణా ఆపరేటర్లు, పెట్రోలియం ఉత్పత్తుల డీలర్లు తలపెట్టిన నిరవధిక సమ్మెకు సిపిఐ(యం) రాష్ట్ర కమిటి సంపూర్ణ మద్ధతు ప్రకటిస్తున్నది.

రవాణా రంగం అసలే ఇబ్బందుల్లో ఉంది. ఒకటి, రెండు వాహనాలున్న చిన్న యజమానులు ఫైనాన్స్ కంపెనీలకు కిస్తీలు కట్టలేక వేలాది లారీలు సీజ్ అయి ఉన్నాయి. ప్రభుత్వ విధానాల వలన ఖర్చులు విపరీతంగా పెరిగి వాహనాల నిర్వహణ క్లిష్టంగా మారింది. టోల్ ట్యాక్స్, డీజిల్‌పై అమ్మకం పన్నుకు అదనంగా లీటరుకు నాలుగు రూపాయలు చొప్పున వసూలు చేస్తున్న వ్యాట్ రద్దు తదితర డిమాండ్లపై ఆపరేటర్లు సమ్మెకు దిగుతున్నారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చినా నేటికి పరిష్కరించక పోవడం అన్యాయం. ఫలితంగా సమ్మె అనివార్యమవుతున్నది.

సమ్మె నివారణకు ఇప్పటికైనా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటి డిమాండ్ చేస్తున్నది.

**ధన్యవాదములతో**

(పెనుమల్లి మధు)
రాష్ట్ర కార్యదర్శి